క్లుప్తంగా

అథ్లెటిక్ పోటీలు ప్రారంభం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్ అసోసియేషన్ల సౌజన్యంతో ట్రస్మా ఆధ్వర్యంలో ఉమ్మడి నందిపేట మండలం ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు. అండర్ 8, 10, 12, 14 విభాగాల్లో బాలబాలికలు పాల్గొన్నారు. పోటీలను ఎంఈవో అవదూత గంగాధర్ ప్రారంభించి, మాట్లాడారు. వివిధ విభాగాల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ప్రతినిధులు దేవన్న, అరుణ్, రమేష్, నాగారావ్, చిన్నారెడ్డి, చిరంజీవి, అక్షర, సన్నీ, రాజుగౌడ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



ఆర్మూర్‌టౌన్: రానున్న రోజుల్లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలని పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి, బీజేపీ జిల్లా కార్యదర్శి గంగొని సంతోష్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బీజేపీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీలను ఎన్నుకొని జిల్లా పార్టీకి అందిచాలన్నారు. నాయకులు ద్యాగ ఉదయ్, జెస్సు అనిల్, పులి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో వీధికుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటిని నివారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో కమిషనర్‌కు కుర్చీకి వినతిపత్రం అందజేశారు. నాయకులు పూజ నరేందర్, పోల సుధాకర్, సుంకరి రవి, దోండిశ్యామ్, షాహిద్, పృథ్వీ, అగ్గుక్రాంతి, రంజిత్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఎస్సై గోవింద్ అన్నారు. పట్టణంలో సోమవారం బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నశాముఖ్ భారత్ కార్యాక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత ఉన్నత చదువులపై దృష్టిసారించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతినిధులు శ్రీధర్, దయానంద్, ఆనంద్, రమేష్, నిఖిల్, చరణ్, రవి, శీను తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లు మానుకోవాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రజల నుంచి అనుమతుల కోసం కౌన్సిలర్లు అక్రమంగా డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరెపల్లి సాయిలు అన్నారు. పట్టణంలోని పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు కమలపురం రాజన్న, శీను, నరేష్, రాజు, మంగ పాల్గొన్నారు

సమస్యలను పరిష్కరించాలి



రుద్రూర్: ఇందిరమ్మ ఇళ్ల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని, దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలు పరిష్కరించాని గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈమేరకు సోమవారం వారు మండలకేంద్రంలో ఎంపీడీవో సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన్నటికి జీపీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, జీపీ నిర్వహణకు అవసరమగు నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యదర్శులు గంగాధర్, గౌస్, మోహన్, గంగారాం, శ్రీనివాస్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా జన్మదినం



అంకాపూర్‌లోని వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న నేతలు



కూనిపూర్‌లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పోతంగల్‌లో కేక్ కట్ చేస్తున్న పోచారం భాస్కర్ రెడ్డి, పార్టీ శ్రేణులు

సాక్షినెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ నాయకులు కేక్‌లు కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. పలు గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సోనియాగాంధీ పుట్టిన రోజునే చేశారన్నారురు. ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థుల బలిదానాలు కావద్దని తెలంగాణ రాష్ట్రం ఇచ్చి, పేద, మధ్య తరగతుల వారికోసం పాటుపడ్డారని కొనియాడారు.



ఆర్మూర్ పట్టణంలో..



మోర్తాడ్‌లో..



బాల్కొండలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు

రైతుల సంక్షేమం కోసం పనిచేస్తాం

ఆర్మూర్: రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఆర్మూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ సాయిబాబాగౌడ్ అన్నారు. పట్టంలోని మార్కెట్ యార్డులో సోమవారం నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం మొదటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి దిశగా తీసుకువెళతామన్నారు. అంతకుముందు మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, కాంగ్రెస్ నాయకులు నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులను సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ విట్టం జీవన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఏవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి

రైతులకు గ్యారంటీ చట్టాలను తీసుకురావాలి

రెంజల్(బోధన్): రైతులకు గ్యారంటీ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకరావాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. మండలంలోని బోర్గాం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని పేర్కొన్నారు. బడా కంపెనీలకు అందిస్తున్న గ్యారంటీలు రైతులకు వర్తించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు పుట్టి నాగన్న, పార్వతి రాజేశ్వర్, ఒడ్డెన్న, నసీర్, పెద్దులు, గంగాధర్, రవి పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

నందిపేట్(ఆర్మూర్)/మోర్తాడ్: ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నందిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, భీమ్‌గల్ ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం పీవోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన పేషంట్లకు అందే వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. సంఘ ప్రతినిధులు గోదావరి, అనీస్, గంగాధర్, ఆశాలత, పావని, గంగుబాయి, శోభ, లలిత, మహిపాల్, అక్షయ్ పాల్గొన్నారు.



నందిపేట వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న పీవైఎల్ నాయకులు

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ఆర్మూర్‌టౌన్: పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజలకు సూచించారు. పెర్కిట్‌లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో చెత్తను వేయవద్దని, మున్సిపల్‌కు సంబంధించిన చెత్త సేకరించే వాహనాలకు అందించాలని ప్రజలకు తెలిపారు. కౌన్సిలర్లు సాల ప్రసాద్, సానిటరి ఎస్సై గజానంద్, పూర్ణమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ అయ్యప్ప స్వాములకు అన్నదానం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో సోమవారం అయ్యప్పస్వాములకు నిత్యన్నదానం కార్యక్రమాన్ని ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ప్రారంభించారు. నందిపేటకు చెందిన బందం సుధాకర్ సహకారంతో జనవరి 10 వరకు కార్యక్రమం కొనసాగుతుందని గురుస్వాములు తెలిపారు.

■ ఘనంగా బండ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని బజార్‌కొత్తూర్ గ్రామంలో సోమవారం బండ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు, కడాలు నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసం, శివసత్తుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో భక్తులు సోమవారం స్వామివారికి పంచామృతలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వర మాహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలతో అన్నదాన ప్రసాదంను స్వీకరించారు.

■ భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో ఆదిమల్లన్న జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారు. గ్రామస్తులు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమకు పండిన పసుపుపంట, ధాన్యాలతో బోనాలు సమర్పించారు. వీడీసీ ఆధ్వర్యంలో గుట్టచుట్టూ దేవత ప్రతిమలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నాగవెల్లి, అగ్నిగుండం దున్నారు.



■ వైభవంగా మల్లన్న జాతర



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో సోమవారం కొమురెల్లి మల్లన్న జాతర వైభవంగా కొనసాగింది. గ్రామస్తులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వీడీసీ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, బలిహారణం చేసి, రథోత్సవం నిర్వహించారు. యువకులు, భక్తులు ఉత్సాహంగా రథాన్ని లాగారు.

సంక్షిప్తం

ఎండోమెంట్ అధికారుల విచారణ

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని తల్వేద గ్రామంలో సోమవారం ఎండోమెంట్ అధికారులు విచారణ చేపట్టారు. గ్రామంలోని కాకతీయ గుడికి సంబంధించిన భూమి విషయంలో ఎండోమెంట్ తహసీల్దార్, అసిస్టెంట్ కమిషనర్ విచారణ చేశారు. గుడికి సంబంధించిన భూమి కబ్జా జరిగినట్లు గ్రామస్తుల ఫిర్యాదు చేయడంతో రికార్డులను పరిశీలించారు. అలాగే గుడికి సంబంధించిన భూమి వివరాలను తెలుసుకున్నారు.

నియామకం

మాక్లూర్: మండలంలోని ఒడ్డెట్‌పల్లికి చెందిన దుద్దు గంగాధర్ అరుణోదయ సంస్కృతి సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఇటీవల నర్సంపేటలో జరిగిన సమాఖ్య రాష్ట్ర సమావేశాల్లో గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర కన్వీనర్ పాపన్న ఒక ప్రకటనలో తెలిపారు.

మాక్లూర్ ఆస్పత్రి మెడికల్ అధికారిగా అజ్మల్

మాక్లూర్: మాక్లూర్ ప్రభుత్వ ఆస్పత్రికి మెడికల్ అధికారిగా సయ్యద్ అజ్మల్ రహమాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సుమారు రెండు సంవత్సరాలుగా ఆస్పత్రికి మెడికల్ అధికారి లేకపోవటంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు అజ్మల్ పూర్తిస్థాయిలో బాధ్యతలు తీసుకోవటంతో ఆస్పత్రి సిబ్బంది సైతం హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యతల స్వీకరణ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టులో సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా గట్టు గంగాధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గంగాధర్‌కు ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

టాక్లీలో పశు వైద్య శిబిరం



రుద్రూర్: పోతంగల్ మండలం టాక్లీ గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశువులకు కృత్రిమ గర్భధారణ, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, సాధారణ చికిత్సలను పశువైద్య సిబ్బంది చేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. మండల పశువైద్యాధికారి సురేష్ కుమార్, జేవీవో మంజుల, వీఏ సుధీర్ గౌడ్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు



ఎడపల్లి(బోధన్): మండలంలోని సాటాపూర్ రైల్వే గేట్ వద్ద పనులకు వచ్చిన బడి బయట పిల్లలను సీడీపీవో జానకమ్మ, సూపర్‌వైజర్ విజయరాణి, జీపీ సెక్రటరీ, స్కూల్ టీచర్లు సోమవారం గుర్తించారు. బడి బయట పిల్లలను దుబ్బతండా పాఠశాలకు, అంగన్‌వాడీ సెంటర్లకు పిల్లలను పంపించాలని వారి కుటుంబసభ్యులకు తెలిపారు. పిల్లలను బడికి, అంగన్‌వాడీ సెంటర్‌లకు పంపించాలని పనులు చేయించవద్దని సూచించారు.

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ



బోధన్: పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర్‌రావు, వేమూరి లక్ష్మి (లయన్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్) దంపతుల మనుమరాలు అన్విత జాతీయస్థాయి ఇన్‌లైన్ హాకీ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీం తరపున ఆమె పాల్గొన్నట్టు వేమూరి లక్ష్మి సోమవారం తెలిపారు. కుటుంబసభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు.

వానరానికి అంత్యక్రియలు

నవీపేట: మండల కేంద్రంలో సోమవారం అనారోగ్యంతో ఓ వానరం మృతిచెందింది. దీంతో గ్రామ యువకులు వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసన తెలుపుతున్న తాజా మాజీ సర్పంచ్‌లు



ఆర్మూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: చలో అసెంబ్లీ కార్యక్రమానికి తమను వెళ్లనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని తాజా మాజీ సర్పంచులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు అరెస్టు చేసి, స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. 2019 – 2024 మధ్య కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక తాజా మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం సర్పంచ్‌ల ఫోరం 'చలో అసెంబ్లీ'కి పిలుపునివ్వగా, తమను వెళ్లనీయకుండా ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. చేసిన పనులకు బిల్లులు విడుదల చేయకుండా నిర్బంధించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేదంటే త్వరలో భారీ నిరసనలు చేపడతామన్నారు. అనంతరం వారిని పోలీసులు సాయంత్రం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.



బాల్కొండలో..



వేల్పూర్‌లో..

రూ.4వేల జీవన భృతి ఇవ్వాలి



రుద్రూర్‌లో ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీడీ కార్మికులు



ఆర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రూ.4016 జీవనభృతి అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆర్మూర్‌లో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ.. బీడీ పరిశ్రమ దెబ్బతినే విధంగా చట్టాలు తీసుకురావడంతో అనేక బీడీ పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. ప్రస్తుతం బీడీ కంపెనీలలో కార్మికులకు సరిపడ పని దొరకడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బీడీ కార్మికులను జీవనభృతి ఇవ్వాలన్నారు. అలాగే రుద్రూర్‌లో టీయూసీఐ ఆధ్వర్యంలో బీడీకార్మికులు ధర్నా నిర్వహించారు. ఉపతహసీల్దార్ సురేందర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మల్లేష్, నజీర్, సుజాత, లక్ష్మీ, శంకరమ్మ, విమల పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

నందిపేట్/ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను, హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు నందిపేట తహసీల్దార్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికి రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. అర్హులకు పెన్షన్లు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్మూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అధికారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజలింగం, వంజరి గంగాధర్, కుతాడి ఎల్లయ్య, భువనేశ్వర్, కుల్దీప్ శర్మ, ఓంకార్, వెంకటనారాయణ, గణేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



నందిపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

కరపత్రాల ఆవిష్కరణ

బోధన్: పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో సోమవారం మానవ హక్కుల వేదిక (హ్యూమన్ రైట్స్ ఫోరం) మహా సభలకు సంబంధించిన కరపత్రాల ను వేదిక జిల్లా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉభయ తెలుగు రాష్ట్రాల పదో మహాసభలు ఈ నెల 14, 15 తేదీల్లో అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహా సభలకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రతినిధులు గడ్డం గంగులు, రమేష్, ఎండీ అహ్మద్, ధరమ్మయ్య (శ్రీనివాస్), మారుతి, అరుణ్‌కుమార్, పుట్ట లక్ష్మి, కందారే శంకర్, ఉషాన్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు) - 9.30 1.35 5.40 9.45
స్క్రీన్-4	పుష్ప-2(తెలుగు) -2.05 6.10

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

బాల్కొండ: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో రాజేశ్‌రావు, ఉపాధ్యాయులు, ఐఈఆర్టీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.